క్లుప్తంగా

బైక్‌ర్యాలీ



రాయపర్తి : తొర్రూరులో తలపెట్టిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ సభకు మండల నుంచి చేపట్టిన బైక్‌ర్యాలీని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. యువకులు, కార్యకర్తలతో కలిసి బైక్‌పై ప్రయాణించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు పాల్గొన్నారు.

'వారధి' కార్యవర్గం ఎన్నిక



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలో వారధి యూత్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బలభద్ర రాజు, ఉపాధ్యక్షులుగా వంశీ, చెట్టి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శిగా దయాకర్, కోశాధికారిగా మామిడాల ఓంకార్, సహాయ కార్యదర్శిగా వరుణ్, డైరెక్టర్లుగా కార్తీక్, అఖిల్ ఎన్నికయ్యారు.

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం



పర్వతగిరి : తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన బాల్య వెంకటరాజుగౌడ్‌ను నియమించారు. హన్మకొండలోని హరిత హోటల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో వెంకటరాజుగౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర నాయకులు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం, జిల్లా అధ్యక్షుడు గోశాల పద్మస్వామి, మార్కర్ రవీందర్, నిరాజ్, మండ శ్యామ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



శేఖరయ్య (ఫైల్)

వర్ధన్నపేట : ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండలంలోని కట్య్రాలలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మిట్టపల్లి శేఖరయ్య (40) గత నెల 29న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు అతడిని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చగా ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి సోదరుడు సుధాకర్ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

ఎంపీపీకి పరామర్శ



రాయపర్తి : ఎంపీపీ జినుగు అనిమిరెడ్డిని అతడి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ సోమవారం పరామర్శించారు. అనంతరం బుచ్చిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన రమేశ్ ఇటీవల మృతి చెందగా అతడి కొడుకులైన రిపోర్టర్ శ్రీకాంత్, ప్రశాంత్‌లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్యగౌడ్, బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి సోమవారం వేర్వేరుగా పరామర్శించారు. అనంతరం రమేశ్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, నాయకులు గడ్డం నరేందర్, నూనె అనిల్, ఎనగందుల శ్రావణ్‌కుమార్, గారె అశోక్, మంచాల సుమన్ పాల్గొన్నారు.

నేడు జిల్లా సదస్సు

పర్వతగిరి : వరంగల్‌లోని రఘునాథ్ భవన్‌లో ఈనెల 10న (నేడు) సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సు నిర్వహిస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంఘాల రాష్ట్ర నాయకులు హాజరై రైతుల సమస్యలపై మాట్లాడతారని చెప్పారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యం

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండలంలో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. గొల్లపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.15 లక్షలతో నిర్మించనున్న మహిళా కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ధర్మాతండాలో రూ.56 లక్షల సీసీ రోడ్డు, బంజరుపల్లిలో 3.46 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులతోపాటు మహిళా కమ్యూనిటీ హాల్, ముదిగొండలో మహిళా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. లావుడ్య వాగ్యానాయక్ తండాలో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. తండాలో ఏర్పాటు చేసిన వాగ్యానాయక్ విగ్రహాన్ని ప్రారంభించి మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు వాగ్యానాయక్ చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి అనేక మంది గిరిజనులకు రాజకీయ భవిష్యత్తునిచ్చిందని తెలిపారు. వాగ్యానాయక్ చరిత్రను పాఠ్యాంశాల్లో పొందుపర్చేలా చొరవ తీసుకుంటానని చెప్పారు. వాగ్యానాయక్ స్ఫూర్తితో ఎస్టీలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, నర్సంపేట డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్, జెడ్పీటీసీ లావుడ్య సరోజ, సర్పంచులు లావుడ్య హరికిషన్, బాదావత్ స్వరూప, లింగాల విజయ, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగని సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.



జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఆర్థికసాయం

మండలంలోని పనికర గ్రామానికి చెందిన బండారు రాజమ్మ–ఉప్పలయ్య దంపతుల కొడుకు పవన్ ఈనెల 8న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రూ.10 వేల సాయం, క్వింటా బియ్యం అందజేసి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, ఎంపీటీసీలు సంగని సూరయ్య, లింగాల అజయ్, సర్పంచ్ పింగిళి విజయ, నాయకులు నరేందర్‌రెడ్డి, గాదె భద్రయ్య, పింగిళి మోహన్‌రెడ్డి, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే అరూరి రమేశ్

వర్ధన్నపేట : ఎమ్మెల్యేగా తనను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. పట్టణంలో రూ.104 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్డు అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, మిషన్ భగీరథ, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, ప్రభుత్వ ఆస్పత్రి భవనాలకు శంకుస్థాపన, ఆర్టీసీ బస్టాండ్, పలు సంఘాల కమ్యూనిటీ హాళ్ల పనులకు సోమవారం ఆయన ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచినట్టు తెలిపారు. తను ఎమ్మెల్యేగా గెలిస్తే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు. వర్ధన్నపేటను మున్సిపాలిటీగా ఉన్నతీకరించి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో భారీగా నిధులు మంజూరీ చేయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు వివరించారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, కమిషనర్ జోనా, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించండి

నర్సంపేట : పట్టణంలోని డిగ్రీ కళాశాల (అటానమస్) అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యేను క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడారు. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీడీసీ సభ్యుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ తోట రమేశ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, సహాయక ఆచార్యులు డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ జె.లఖన్‌సింగ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రిన్సిపాల్

సన్మానం



గీసుకొండ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆఫీసు సూపరింటెండెంట్లుగా ఉద్యోగోన్నతి పొందిన టీఎన్జీఓల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, మంచిక ప్రమోద్‌గౌడ్‌లను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, టీఎన్జీఓల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, మెడికల్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

భూపాల్‌పల్లి డీఎంహెచ్‌ఓకు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో డీఐఓగా పని చేసి భూపాల్‌పల్లి డీఎంహెచ్‌ఓగా నియామకమైన డాక్టర్ చల్లా మధుసూదన్‌ను వరంగల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ, ప్రభుత్వ ఫార్మసిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, నాయకులు సన్మానించారు.

సదుపాయాలు కల్పించేలా పనులు

నర్సంపేట : ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా పనులు చేపట్టి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ తెలిపారు. పట్టణంలోని 24 వార్డుల్లో సీసీ రోడ్ల, డ్రెయినేజీ నిర్మాణం కోసం టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.11 కోట్లు మంజూరు కాగా 21వ వార్డులో రూ.24 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, రామారావు, శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

రాయపర్తి : మండలంలోని గట్టికల్‌లో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పాలకవర్గంతో కలిసి సర్పంచ్ చిన్నాల వనజ లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో రూ.25 లక్షలు మంజూరు చేయగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, నాయకులు చిన్నాల శ్రీనివాస్, వార్డు సభ్యులు బెల్లంకొండ పద్మ, మేరుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవన పనులు..

దుగ్గొండి : మండలంలోని చాపలబండలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను సర్పంచ్ ఎడెల్లి రజిత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిండి కుమారస్వామి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, ఎడెల్లి ఉమేశ్‌రెడ్డి, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని

చెన్నారావుపేట : మండల కేంద్రంలో చేపట్టిన గ్రామైక్య సంఘ భవన నిర్మాణ పనులను వీఓ అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, గోపు మమత సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు యాటకల్ల శ్రావణి, హంస స్వప్న, వీఓలు మారెల్లి కోమల, ఆమని, సుధ, మంజుల, సీసీ కట్టయ్య, ఏఎస్‌ఏ రజిత పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలో శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, సరస్వతి గ్రామైక్య సంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. వీఓ సంఘాల భవనాలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసాని రమేశ్, ఎంపీటీసీ చెరుకుపెల్లి విజేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మహేందర్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, అన్వేశ్, మల్లయ్య, నరేందర్, సాంబయ్య, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న దార్ల రాజేందర్

నర్సంపేట : తపాలా సేవలను వినియోగించుకోవాలని ప్రజలను స్థానిక సబ్ పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్ కోరారు. ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా సబ్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రాజేందర్ మాట్లాడారు. శాఖ ఉత్తరాల బట్వాడా, బ్యాంకింగ్ సేవలు, రికరింగ్ డిపాజిట్లు, సేవింగ్, సుకన్య, మహిళా సమ్మాన్ సేవింగ్ ఖాతాలు, సీనియర్ సిటిజన్ ఖాతాలు, కిసాన్ వికాస్ పత్రాలు, తదితర సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. వివిధ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖాతాలు, ఐపీపీబీ వంటి బ్యాంకింగ్ సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ రాజన్, సిబ్బంది శాబుద్దీన్, సంపత్‌కుమార్, రవి, లావణ్య, అనూష, రవళి, కృష్ణ, ప్రనీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



నెక్కొండ : మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు కులస్తులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పీఏసీఎస్ చైర్మన్ మారం రాము కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాము మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో బైరు రాజాలు, బొల్లం బుచ్చిరాములు, గోలి భిక్షపతి, పోశాల జగన్, వెంకన్న, బైరు నర్సయ్య, దేవులపల్లి భిక్షపతి, బైరు మల్లేశం, బైరు సతీశ్ చేరగా కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ యాదవ్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు మాదాసు రవి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, యాసం బాలకృష్ణ, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మెరుగైన వైద్యమే ధ్యేయం

నర్సంపేట రూరల్ : గ్రామాల్లో ప్రజలకు మెరుగైనా వైద్యం అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసిందని ఎంపీపీ మోతె కళావతి, జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ తెలిపారు. మండలంలోని మహేశ్వరం, లక్నెపల్లి, మాదన్నపేట, ముత్తోజిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరాల బారిన పడినా, అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే పల్లె దవాఖానాలో చూపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, నాయకులు ఈర్ల నర్సింహరాములు, మోతె జయపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



దవాఖానాను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి

రాయపర్తి : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ ప్రభుత్వమే చేస్తున్నట్టు ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని తెలిపారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రానున్న ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, జిల్లా నాయకుడు రవీందర్‌రావు, దళితమోర్చా మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు మంచాల సుమన్, సందీప్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ యాకూబ్‌రెడ్డి. తదితరులు

నెక్కొండ : సెయింట్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థులు మాలోత్ భరత్, బి.కీర్తి, బి.లావణ్య కరాటే పోటీల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ చల్లా యాకూబ్ రెడ్డి తెలిపారు. ఆ ముగ్గురు విద్యార్థులను పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక గ్లోబల్ షోటోకాన్ అకాడమీ నుంచి విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారని చెప్పారు. ద్వితీయ స్థానాల్లో కటా విభాగంలో మాలోతు భరత్, బాలికల విభాగంలో బి.కీర్తి, తృతీయ స్థానంలో బి.లావణ్య మెడల్స్ సాధించారని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్లా మమత, కరాటే మాస్టర్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు దేవేందర్, రమేశ్, రఘు, శ్రీనివాస్, శ్రీకాంత్, సుధాకర్, రమ్య, లావణ్య, శ్రావణి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు'తో ఆర్థికాభివృద్ధికి బాటలు



రాయపర్తి : దళితబంధు పథకంతో ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంకినేని ఎల్లస్వామికి మంజూరైన దళితబంధుకు సంబంధించిన ప్రొసిడింగ్స్‌ను సోమవారం ఆయన అందించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను పేదలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుగులోత్ కిషన్, ఎంపీఓ రామ్మోహన్, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, జంపాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాల అమలు ఖాయం



ఖానాపురం : మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి



చెన్నారావుపేట : ప్రచారం చేస్తున్న నాయకులు

ఖానాపురం : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే గ్యారంటీ పథకాల అమలు ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. మండలంలోని భద్రుతండ, కొత్తూరు, రంగాపురం, మర్నాగిబోడు తండాల్లో సోమవారం 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి, హరి బాబు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పూల్‌సింగ్, నాయకులు మురళి, రవి, ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, మంచాల సదయ్య, సిద్దన రమేశ్, బిల్ల ఇంద్రసేనారెడ్డి, అమీరొద్దీన్, పెండ్లి రాజేందర్, వెంకట్‌రెడ్డి, బండి హరీశ్, రూపిక శ్రావణ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తేనే బంగారు భవిష్యత్

రాయపర్తి : చదువులో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని మైలారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని 250 మంది విద్యార్థులకు మామిడాల బుచ్చమ్మ–రామిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వవిద్యార్థి మామిడాల రవీందర్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కుమార్ మాట్లాడారు. విద్యార్థులు అవకాశాలను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం రవీందర్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రవీందర్‌రెడ్డిని సత్కరిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

180 'డబుల్' ఇళ్ల మంజూరు

ఖానాపురం : మండలంలో కొత్తగా 180 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరైనట్టు ఎంపీపీ ప్రకాశ్‌రావు తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో అశోక్‌నగర్‌లో ఎకరంన్నర, ఖానాపురంలో ఎకరం భూమి సేకరించినట్టు తెలిపారు. టెండరు ప్రక్రియ సైతం పూర్తైనట్టు చెప్పారు. త్వరలోనే మిగతా పనులు మొదలౌతాయని తెలిపారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటనర్సయ్య, వెంకట్‌రెడ్డి, రమేశ్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ శారద

దుగ్గొండి : మండలంలోని చలపర్తి గ్రామంలో పంటలు నష్టపోయిన రైతులకు సర్పంచ్ ముదరకోల శారద ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలోని 262 మంది రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ దయాకర్, ఏఈఓ రాజేశ్, ముదరకోల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కావ్య, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్, నాయకులు నల్ల నర్సిరెడ్డి, కర్రు రమేశ్ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ నాయకులకు గుణపాఠం తప్పదు'



సమావేశంలో మాట్లాడుతున్న రాజు

ఖానాపురం : ప్రభుత్వ పథకాలను అడ్డుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులకు గుణపాఠం తప్పదని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొన్కటి రాజు అన్నారు. మండలంలోని ధర్మరావుపేటలో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మహిళా సంఘాలకు భవనాలు, యువజన సంఘాలకు స్థలాలు ఇస్తున్నట్లు బాండ్ పేపర్లు రాసి ఇచ్చారని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో భవనాలు నిర్మించకుండా ఎన్నికల ముందు శంకుస్థాపనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వ్యవసాయ అధికారులు సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు కొన్కటి సుధకన్, లింగాల మల్లికార్జున్, గాలి దేవేందర్, గుట్టయ్య, అనిల్, శ్రీకాంత్, సత్యనారాయణ, రాంరెడ్డి, కిరణ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.